# తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాల ఫలితమే నేటి రాష్ట్రం

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**కరపత్రం ప్రతినిధి, జమ్మికుంట జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

ముందుగా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి గాంధీ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులర్పించి, ప్రజాకవి గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరుల త్యాగాలు, విద్యార్థుల ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమకారుల అంకితభావంతో ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం తెలంగాణ చరిత్రలో సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు.

తాను కూడా తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థి నాయకుడిగా ఉద్యమాల్లో పాల్గొని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ కోసం పోరాడుతూ కేసులు ఎదుర్కొని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన రోజులు ఇప్పటికీ గుర్తున్నాయని చెప్పారు. నేడు అదే తెలంగాణ రాష్ట్రంలో జమ్మికుంట ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం తన జీవితంలో ఎంతో గర్వకారణమని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని, వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా "వీరులారా వందనం" గేయాన్ని ఆలపిస్తూ అమరవీరుల స్ఫూర్తిని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మేనేజర్ జి. రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

- వంచ శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కరీంనగర్ తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కరీంనగర్ తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఎందరో అమర వీరుల త్యాగ ఫలంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 12 సంవత్సరం అవుతుందని తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నాగుల బాలగౌడ్, సందబోయిన రాజేశం, ఇట్టామల్లేశం, రొడ్డ శ్రీనివాస్, రోడ్డ శ్రీధర్, వైద భూపతి, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినిత్, ఎర్రోజు హయాగ్రీవా చారి, వేముల రాజేశం, వాడ్కాపురం లక్ష్మిరాజ్యం, ఎన్నం రమేష్, కళ్యాడపు నరేష్, ఆకుల కాంతయ్య, దేశ్ నరేందర్ దత్తు, తాటికొండ శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

– అనాధాశ్రమంలో నిత్యావసర వస్తువుల పంపిణీ --
సేవా కార్యక్రమాలతో ప్రత్యేక ఆకర్షణ





**కరపత్రం ప్రతినిధి., జమ్మికుంట జూన్ 2**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని శివాలయ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకులు, సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. వేడుకలు సేవా కార్యక్రమాలతో కొనసాగుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది.

జన్మదిన వేడుకల అనంతరం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమాన్ని సందర్శించిన ఫౌండేషన్ సభ్యులు అక్కడి చిన్నారులు, నిర్వాహకులతో కలిసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనాధాశ్రమానికి బియ్యం, కిరాణా సామగ్రి, ఇతర నిత్యావసర వస్తువులను అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, పల్లె ప్రభాకర్ గౌడ్ సేవా దృక్పథంతో సమాజంలోని పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం, విద్యార్థులకు విద్యా సహకారం అందించడం, యువతకు ప్రోత్సాహం కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నారని పేర్కొన్నారు.

పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అనేక కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సమాజాభివృద్ధికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలకు వేదికగా మార్చడం అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, కడవెరుగు సంపత్, బండారి శ్రీనివాస్ యాదవ్, గిరవేన సతీష్ యాదవ్, ఉయ్యాల రాకేష్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన నాగరాజు, తాటికంటి ఐలయ్య, తాటికంటి వీరస్వామి, గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జూన్ 2**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలరెడ్డి ఆధ్వర్యంలో విద్యానగర్ 22వ డివిజన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాడి బాలరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్‌లో తెలంగాణ కోసం బలంగా వాదించి, తెలంగాణ అమరుల ప్రాణత్యాగాల విలువలను దేశానికి తెలియజేసిన నాయకురాలు సుష్మా స్వరాజ్ అని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బీజేపీకి 185 మంది ఎంపీలు ఉండటం వల్ల తెలంగాణ బిల్లుకు పూర్తి మద్దతు లభించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ ఎంపీలు కీలకంగా సహకరించారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పార్లమెంట్‌లో తెలంగాణ అంశాన్ని ఎన్నడూ సమర్థవంతంగా ప్రస్తావించలేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దయ్యాల మల్లేశం, ఓబీసీ కార్యదర్శి అప్పల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు తిరుమల్ రెడ్డి, కాసం సంతోష్, వెంకటస్వామి, విద్యాసాగర్, మోహన్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత కాంగ్రెస్ నాయకులను మోసం చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజ్ కు కవ్వంపల్లి సత్యనారాయణ పై ఫిర్యాదు
- నా బ్లాక్ మెల్ నిరూపిస్తావా ఎమ్మెల్యే కవ్వంపల్లి ? నీ అక్రమ వసూళ్లు నేను నిరూపిస్తా బహిరంగ చర్చకు సిద్ధమా ?
- కాంగ్రెస్ నాయకులు తిప్పారావు సంపత్



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ దళిత నాయకులను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మోసం చేసి ఇతర పార్టీ నుండి వలస వచ్చిన వారికి పార్టీ పదవులు ఏకపక్షంగా ఇచ్చాడని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిప్పారపు సంపత్ ఆరోపించారు. మంగళవారం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ దళితుడనే ముసుగులో పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నా జాతి మాల, మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జిల్లా స్థాయిలో పోస్టులు ఇవ్వకుండా అన్యాయం చేసిన ఘన చరిత్ర కవ్వంపల్లి సత్యనారాయణకే దక్కుతుందని తెలియజేస్తున్నా గత వారం రోజుల కిందట హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కవంపల్లి సత్యనారాయణ కష్టపడ్డ నాయకులకు పోస్టులు ఇవ్వలేదని సాక్ష్యాలతో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది నేను పెట్టిన తెల్లవారే దాదాపు 100 మంది పైగా గాంధీభవన్ కవ్వంపల్లి సత్యనారాయణ దళితులకు అన్యాయం చేశారని పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. నిన్న కూడా కవ్వంపల్లి పార్టీ నియమ నిబంధనలు తప్పాడని కష్టపడ్డ కాంగ్రెస్ దళితులకు పోస్టులు ఇవ్వకుండా ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పోస్టులు ఇచ్చాడని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది దానిని ఉద్దేశించి కవ్వంపల్లి నా మాల మాదిగలకు అన్యాయమే చేయకుంటే ఇంతమంది ఎందుకు ధర్నా చేస్తున్నారు ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారని కవ్వంపల్లి ని ప్రశ్నిస్తున్నా తప్పును ఒప్పుకోకుండా తన చెంచాలతో తిప్పారపు సంపత్ బ్లాక్ మెలర్ అని ప్రెస్ మీట్ లు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి కి నేను ఎవరినైతే బ్లాక్ మెయిల్ చేశానో సాక్ష్యాలతో చూపించాలని డిమాండ్ చేస్తున్నాను లేదా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మార్వో పోస్టింగ్, ఎంపీడీవో పోస్టింగ్, ఎస్సై పోస్టింగ్, సీఐ పోస్టింగ్, మరియు గ్రానైడ్ క్వారీలు, ఇసుక క్వారీల దగ్గర ఎవరెవరి దగ్గర ఎంత తీసుకున్నాడో సాక్ష్యాల సహా చూపిస్తానని అదే ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్న నీ షాడో ఎమ్మెల్యే మురళీధర్ రెడ్డి మానకొండూరు నియోజకవర్గంలో రోజురోజుకు తన అరాచకాలు ఎక్కువ అయ్యాయని ఇప్పటికైనా మీ వైఖరిని మార్చుకొని నా జాతి మాల మాదిగలకు తన ఎస్సీ విభాగంలో రాష్ట్ర, జిల్లా స్థాయి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న తన చెంచాలతో నీ చెంచాలతో ప్రెస్ మీట్ లు పెట్టిస్తే ఊకుండే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# మంథని లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి, మంథని జూన్ 2**



మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్తయ్య అందరికి స్వీట్లు పంపిణీ చేశారు మంథని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ మడమ తిప్పని పోరాటంతో,14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ప్రయాణంలో చావునోట్లో తలపెట్టి, ఢిల్లీ పీఠాన్ని కదిలించి, కోట్లాది మంది కలల తెలంగాణను సాకారం చేసిన ఉద్యమ నాయకుడు మన తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పిస్తూ స్మరించుకున్నారు రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎన్నో మంచి పనులు చేశారని మళ్ళీ ఎమ్మెల్యే అవుతారని ప్రజలు కూడా బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జూన్ 2**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినదని , ప్రజలందరికీ వనరులు అందుబాటులో ఉంటున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ , కాలేజెస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమరవీరుల , తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమేని , పలువురి పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 2014లో సాధ్యమైనదని మన దేశంలోని 29 రాష్ట్రంగా పరిగణించడం జరిగిందని చెప్పారు. మన రాష్ట్రం మన వనరులతో మన అభివృద్ధిని సాధ్యం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ వివక్షకు గురైనప్పటికీ పలు ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించింది అని చెప్పారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలతో పాట, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధిని శరవేగంగా సాధిస్తున్నామని అభిప్రాయపడ్డారు .తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి అయిన కాలోజి నారాయణరావు , దాశరధి , సురవరం ప్రతాపరెడ్డి , చాకలి ఐలమ్మ , కొమరం భీమ్ తదితరుల నుండి స్ఫూర్తిని తీసుకొని పోరాటపటిమను కొనసాగించి ఎటువంటి జాప్యం లేకుండా దీటుగా సమాధానాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధింపచేసుకున్నామని , కలను సహకారం చేసుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర గేయాలను ఆలపించి రాష్ట్రం పట్ల బాధ్యతను , ఆప్యాయతను పెంపొందించారు. వేడుకలలో భాగంగా పలువురు ఉపాధ్యాయులు నృత్యాలు చేసి ఆలోచింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# వివక్ష ఇంకా మీ మాటల్లో స్పష్టంగా కనిపిస్తున్నది

తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు రాష్ట్రం అంతా సంబురాలు జరుపుకుంటుంటే.. పక్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ గడ్డపై నిలబడి తన అక్కసు వెళ్లగక్కిండ ని తెలంగాణ అంటే అణువణువునా అదే ద్వేషం,అదే వివక్ష ఇంకా మీ మాటల్లో స్పష్టంగా కనిపిస్తున్నది తెలంగాణ మీ అయ్య జాగీరా అని పవన్ కళ్యాణ్ వాడిన భాష చూస్తుంటే రక్తం మరుగుతున్నద ని మండిపడ్డారు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న మా అమరవీరులను అవమానించే విధంగా నీ మాటలున్నాయితెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవి త్యాగం చేసి,ఆమరణ నిరహార దీక్ష చేసిన చరిత్రలు మావ ని గుర్తు చేశారు టిడిపి,బిజెపి కలిసి జట్టుగా తెలంగాణపై మళ్లీ కుట్రలు చేస్తున్నట్లుగా మాకు అనుమానం కలుగుతున్నద ని ఇక్కడ వ్యాపారాలు చేసుకోండి గానీ, తెలంగాణ అస్థిత్వాన్ని కించపరిస్తే సహించేది లేదుతర్వాత జరిగే పరిణామాలకు మీరే బాధ్యులు...మా సహనాన్ని పరీక్షించొద్ద ని చెప్పారు 6సార్లు చట్ట సభలకు ఎన్నికైన సీనియర్ పొలిటీషియన్‌గా మీకు సలహా ఇస్తున్నా అని డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న మీరు మీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై దృష్టి సారించండి..రెండు ప్రాంతాలు అభివృద్ధిలో పోటీపడాలి తప్ప ప్రాంతీయ విద్వేషాల్లో కాద ని అన్నారు ఇకపై ఆంధ్రా కాంట్రాక్టర్లకు తెలంగాణలో ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇవ్వబోం అని ఇలాంటి చట్టం తీసుకురావడానికైనా వెనకాడబోం..తెలంగాణ కోసం ఎంతకైనా తెగిస్తాం...బరిగీసి నిలబడతాం.. తస్మాత్ జాగ్రత్త. అని హెచ్చరించారు

